క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు : మండలంలోని బేతవోలు సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ లైన్ మరమ్మతుల కారణంగా జెర్రిపోతులగూడెం ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.30,116 విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం ఇస్తున్న రేపాల పురుషోత్తం, ఉషారాణి దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి బుధవారం బృందావనపురం గ్రామ మాజీ సర్పంచ్ రేపాల ఉషారాణి, పురుషోత్తం దంపతులు రూ.30,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ గుప్త, వందనపు సూర్యప్రకాషరావు, చెన్నూరు వెంకటేశ్వర్లు, బుస్సా మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, వందనపు మోహన్‌రావు, దయాకర్‌రావు, ఉపేందర్, ఎస్‌ఎన్‌మూర్తి, చంద్రమోహన్ పాల్గొన్నారు.

నేడు గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

మఠంపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో సీట్ల భర్తీ కోసం ఈనెల 31 స్పాట్ అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ సి.విజయలక్ష్మి బుధవారం తెలిపారు. విద్యార్థులు మెమో, టీసీ, ఆదాయం, కులం, బర్త్ సర్టిఫికెట్లు, స్టడీ కండక్ట్‌తో ఉదయం 9 గంటల నుంచి హాజరై దరఖాస్తు చేసుకోవాలని, మధ్యాహ్నం 2గంటల నుంచి కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు.

సభ్యత్వ నమోదు



సభ్యత్వం అందజేస్తున్న గోదేశి దయాకర్

గరిడేపల్లి : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోదేశి దయాకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్ర కృష్ణారెడ్డి, బొంత సైదిరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు సందీప్‌కుమార్, జిల్లా కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాజశేఖర్, సాయిలు, వీరస్వామి, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దారికి అడ్డుగా ఉన్న గోడ తొలగింపు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలోని గోవిందపురంలో దారిలో రాకపోకలకు అడ్డుగా ఉన్న గోడను హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు బుధవారం తొలగించి మార్గం సుగమం చేశారు. గత 11 ఏళ్ల క్రితం గోవిందపురంలో కొందరు వ్యక్తులు దారికి అడ్డుగా గోడ నిర్మించారు. దీంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. దీనిపై బొల్లెద్దు వెంకటేశ్వర్లు హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం హైకోర్టు ఈ దారిని పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించింది. దీంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పోలీసుల బందోబస్తుతో గోడను తొలగించారు.

చెరువులను కాపాడాలని వినతి

నేరేడుచర్ల : తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను బుధవారం హైదరాబాద్‌లో నేరేడుచర్ల మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య కలిశారు. ఈ సందర్భంగా మత్స్య సొసైటీల అభివృద్ధితో పాటు కబ్జాలకు గురవుతున్న చెరువులను కాపాడాలని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లలు నాణ్యతగా లేవని, సొసైటీలకు సబ్సిడీ నగదునే నేరుగా జమ చేయాలని కోరారు.

ఎస్‌ఐపై ఆరోపణలు అవాస్తవం

మునగాల : మునగాల ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్‌పై మండలానికి చెందిన కొందరు బీఆర్‌ఎస్ నాయకుల ప్రోద్బలంతో పలువురు దళితులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మునగాలలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపవరంనకు చెందిన కొందరు దళితులు బీఆర్‌ఎస్ నాయకుల ప్రోద్బలంతో నిరసన తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎస్‌ఐపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. పార్టీ మండల నాయకులు కాలె సామియేలు, కొమ్ము ఈదారావు, లంజేపల్లి శ్రీను, ఎండి.రషీద్, నలమాద మల్సూర్, తక్కెళ్లపాటి సాయికుమార్, పాషా, శంకర్, అప్పారావు, నాగరాజు, వినయ్, శ్రీను పాల్గొన్నారు.

ఊపందుకున్న ఇళ్ల నిర్మాణం

- గరిడేపల్లిలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు
- బేస్‌మెంట్, గోడలు, స్లాబ్ లెవల్‌లో 235 ఇళ్లు
- ముగ్గు పోసినవి 169



గరిడేపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు

గరిడేపల్లి : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపికైన గరిడేపల్లి మండల కేంద్రంలో ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. ఆషాఢంలో లబ్ధిదారులు కొత్త ఇంటి నిర్మాణం చేపట్టలేదు. ప్రస్తుతం శ్రావణమాసం ఆరంభం కావడంతో ముగ్గు పోసి ఇంటి నిర్మాణాలను ప్రారంభిస్తున్నారు. గరిడేపల్లి గ్రామానికి మొత్తం 441 ఇళ్లు మంజూరయ్యాయి. వాటిలో 126 ఇళ్లు బేస్‌మెంట్ దశలో ఉన్నాయి. 80 ఇళ్లు రూఫ్ లెవల్‌లో ఉండగా, 36 స్లాబ్ దశలో ఉన్నాయి. మొత్తం 162 ఇళ్లకు అధికారులు ముగ్గు పోయగా పనులు ప్రారంభిస్తున్నారు. అధికారులు వివిధ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు వచ్చేలా చూస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నారు. బేస్మెంట్ లెవల్‌లో ఇంటి నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, లింటల్ లెవల్‌లో రూ.లక్ష, స్లాబ్ వేశాక రెండు లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయినాక మరో రూ.లక్ష సహకారం ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు అందుతోంది. అయితే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాల పనులు ప్రారంభించకుంటే రద్దు చేస్తామని అధికారులు ప్రకటించడంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఇన్నాళ్లు ఆగిన లబ్ధిదారులు కూడా ప్రస్తుతం ఇళ్లు నిర్మించుకుంటున్నారు. అర్హత ఉన్న మరి కొంత మంది రెండో లిస్టు కోసం ఎదురు చూస్తున్నారు. సుమారు 150 మంది రెండో లిస్టు విడుదల చేసేత ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

సొంతింటి కల నెరవేరుతోంది



మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఇంటి నిర్మాణం బేస్మెంట్ లెవల్ పూర్తి కాగానే లక్ష రూపాయలు బిల్లు వచ్చింది. ప్రస్తుతం గదుల నిర్మాణం కొనసాగుతోంది. మరో బిల్లు కూడా వస్తుందని అధికారులు చెప్పారు. పదేళ్ల తర్వాత సొంతింటి ఇంటి కళ నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది.

– రావుల రామకోటమ్మ, లబ్ధిదారురాలు

200 మందికి పైగా బిల్లులు అందాయి



గరిడేపల్లి గ్రామానికి 441 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇంటి నిర్మాణాలు పూర్తి కాగానే ఆన్‌లైన్‌లో ఇంటి ఫొటో అప్‌లోడ్ చేస్తున్నాం. దీంతో ఇంటి బిల్లులు కూడా సకాలంలో మంజూరవుతున్నాయి. ఇప్పటికీ సుమారు 200 మంది లబ్ధిదారులకు పైగా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు గాను బిల్లులు అందాయి.

– గుగులోతు నాగేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి, గరిడేపల్లి

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న తిరుపతమ్మ, రామారావు, అధికారులు

మునగాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో లబ్ధిదారులకు మంజూరైన రేషన్‌కార్డులను అందజేసి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వంగవేటి రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ బి.రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి బసవయ్య, ఉప్పుల జానకిరెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కాసర్ల బోస్, గంధం సైదులు, ఎండి.రషీద్, కొమ్ము ఈదారావు, షేక్ పాషా, మట్టయ్య యాదవ్, మండవ శ్రీను, పసుపులేటి గోపి, నల్లమాద మల్సూర్, నలబోలు సతీష్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ఐఎన్‌టీయూసీ కృషి



ఐఎన్‌టీయూసీ సభ్యత్వాలు అందజేస్తున్న యరగాని నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ : అన్ని రంగాల కార్మికుల సంక్షేమానికి ఐఎన్‌టీయూసీ కృషి చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో పార్ బాయిల్డ్ రైస్‌మిల్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నాయకుడు బైరు బాలయ్యతో పాటు పలువురు ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించి సభ్యత్వాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, బ్లాక్ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముక్కంటి, పట్టణ అధ్యక్షుడు రామరాజు, నాయకులు జానయ్య, వీరబాబు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు, బీఆర్‌ఎస్ నాయకులు

నేరేడుచర్ల : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు నేరేడుచర్ల పోస్టాఫీసు వద్ద పింఛనుదారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేత రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులకు ప్రభుత్వం రెట్టింపు పింఛన్లు ఇస్తామని చెప్పి 20 నెలలు కావస్తుందన్నారు. విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ఉపాధి హామీ కూలీలకు ఈత్మీయ భరోసా కింద రూ.10 వేలు, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, జిలకర రామస్వామి, ఇంతియాజ్, పారెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మణ్‌రావు, కరుణాకర్, సఖీ, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల ధర్నా కరపత్రం ఆవిష్కరణ



ధర్నా కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కోదాడ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని ఆ కమిటీ కన్వీనర్ బడుగుల సైదులు కోరారు. బుధవారం కోదాడ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ధర్నా కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ జిల్లాల్లో కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్నందున ఆగస్టు 1న నిర్వహించతలపెట్టిన ధర్నాను 5వ తేదీకి మార్చినట్లు తెలిపారు. అన్ని రకాల కేడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాండురంగాచారి, మార్కేండేయ తదితరులు పాల్గొన్నారు.

1న చేయూత పింఛన్‌దారుల సదస్సు



మునగాల : ఆకుపాములలో సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

మునగాల : హుజూర్‌నగర్‌లో ఆగస్టు 1వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించబోయే చేయూత పింఛన్‌దారుల సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఆకుపాముల, తాడువాయి, ముకుందాపురం గ్రామాల్లో నిర్వహించిన సదస్సు సన్నాహక సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను, తాళ్లపాక వీరబాబు, బాబు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలి

చిలుకూరు : దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం చిలుకూరు మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో నిర్వహించిన వీహెచ్‌పీఎస్, చేయూత పెన్షన్‌దారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 1వ తేదీన హుజూర్‌నగర్‌లో నిర్వహించే వీహెచ్‌పీఎస్ చేయూత పెన్షన్‌దారుల జిల్లా సదస్సులో పెన్షన్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్ఎఫ్ నాయకులు కొండపల్లి ఆంజనేయులు, కర్రల విజయ్‌రావు, మాతంగి వీరస్వామి, మల్లెపంగు సూరిబాబు, పుట్టపాక పిచ్చయ్య, కాంపాటి పున్నమ్మ, పుట్టపాక వీరస్వామి, కమతం కామేశ్వరమ్మ, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

నడిగూడెం : ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని చాకిరాల, వల్లాపురం, సిరిపురం గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్‌లో నిర్వహించనున్నసదస్సును విజయవంతం చేయాలన్నారు. మిట్టగణుపుల మోష, నూకపంగు గుర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ, ఎస్ఐ

నడిగూడెం : మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గండమళ్ల అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డి.భానునాయక్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ జానిపాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

కోదాడరూరల్ : ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే వాహనదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. బుధవారం కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద గల ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్లు, వాహనదారులకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. ఆటోలు, మినీ టాటా ఏస్‌వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, అతివేగంగా వాహనాలను నడపొద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరహరి, మోహన్‌రావు, చలపతిరెడ్డి, సంజీవరావు, ఆటో డ్రైవర్లు ఉన్నారు.


మత మార్పిడిలు ఆపడమే లక్ష్యం



ర్యాలీ నిర్వహిస్తున్న ధర్మజాగరణ సమితి సభ్యులు

నేరేడుచర్ల : మత మార్పిడిలు ఆపడం, మతం మారిన వారిని స్వధర్మంలోకి తీసుకురావడమే ధర్మ జాగరణ సమితి లక్ష్యమని ఆ సమితి జిల్లా నేత మామిడి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని శివాలయంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ధర్మజాగరణ సమితి కార్యకర్తల శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలోని ప్రధాన వీధుల్లో సీతారామాంజనేయస్వామి చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందుల లక్ష్మీనర్సింహశాస్త్రి, కార్యకర్తలు బంటు శ్రీనివాస్, నర్సినాయక్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు మాశెట్టి మోహన్, సతీష్ తదితరులు ఉన్నారు.

దేశ భవిష్యత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న త్రివిక్రమానందాచార్యులు

హుజూర్‌నగర్ : దేశ భవిష్యత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైందని రామకృష్ణ సేవా సమితి (హైదరాబాద్) గురూజీ, వ్యక్తిత్వ వికాస నిపుణుడు త్రివిక్రమానందాచార్యులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మానసిక, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమ కలిగి ఉండాలన్నారు. పూర్తి ఏకాగ్రతతో అభ్యసించాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఎంత ముఖ్యమో శారీరక ఉల్లాసం కూడా అంతే ముఖ్యమని దానికోసం ప్రతిరోజు ఆటలాడాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎండీఆర్ విద్యా సంస్థ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.భూపాల్ రెడ్డి, ఏట నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్‌పై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో



కీతవారిగూడెంలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామ శివారులో గల శ్రీనివాస క్రషర్ మిల్లులో బ్లాస్టింగ్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కంకర మిల్లులో రాత్రి సమయంలో బ్లాస్టింగ్ చేస్తుండటంతో భారీ శబ్దాలు వస్తున్నాయని, కొన్నిసార్లు విషవాయువులు వెలువడి గ్రామంలోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ఎక్కువ మోతాదులో పేలుడు పదార్థాలు ఉపయోగించి బ్లాస్టింగ్ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో కంకర మిల్లుల చుట్టూ ఉన్న వ్యవసాయ భూములు భూసారం కోల్పోతున్నాయని, బోర్లు పూడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవులు, మామిడి వెంకటేశ్వర్లు, కీత రామారావు, చిట్టిబాబు, బొల్లేపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, ఎల్లావుల నారాయణ, ఆవుల సైదులు, ఇండ్ల వెంకటేష్, జంగయ్య, ధనమూర్తి, శ్రీను, చిన్నబ్బాయి, నాగరాజు, నరేష్, సంజయ్‌బాబు, మోహన్‌రావు, బక్కయ్య, భిక్షం, వెంకటేష్, పెద్ద ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలని గ్రామస్తుల ఆందోళన



సిరికొండలో ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు, సీపీఎం నాయకులు

మోతె : మండలంలో సిరికొండ గ్రామంలో తాగునీటి కోసం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యుడు కాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామానికి గత మూడు నెలల నుంచి పాలేరు జలాలు అందడం లేదని తెలిపారు. దీంతో బోర్లు, బావుల వద్ద నుంచి బిందెలతో తెచ్చుకుంటున్నారని తెలిపారు. వాటర్ ప్లాంట్‌ల వద్ద కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. అధికారులు చొరవ చూపి గ్రామంలో తాగు నీటి పైపు లేన్ గేటు వాల్వ్‌కు మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాంపాటి జానయ్య, బోడపట్ల హుస్సేన్, రేపాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల నుంచి సాగునీరు విడుదల



ఆర్- 9 ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు విడుదల చేస్తున్న నాయకులు

మునగాల : సాగర్ ఎడమ కాలువపై మునగాల శివారులో గల ఆర్- 9 ఎత్తిపోతల పథకం నుంచి బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాలే సామియేలు సాగునీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో రైతులు బేతం రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, బూతుకూరు వెంకటరెడ్డి, దేవరం శ్రీనివాసరెడ్డి, బొంతు విజయ్, కోటిరెడ్డి, సక్రునాయిక్, హనుమారెడ్డి, గుర్వయ్య పాల్గొన్నారు.

ఎల్– 33 ఎత్తిపోతల నుంచి..

మండలంలోని ఎల్– 33 ఎత్తిపోతల పథకం నుంచి బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరపతమ్మ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వంగవేటి రామారావు, కాంగ్రెస్ మండల నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల బోస్, పసుపులేటి గోపి, గంధం సైదులు, ఓరుగంటి రవి, మహ్మద్ రషీద్, చింతకాయల నాగరాజు, మండవ శ్రీను, కుక్కడపు లక్ష్మయ్య, సీపీఎం నాయకుడు దేవరం వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ముక్త్యాల కాలువకు సాగునీరు విడుదల చేయాలి

హుజూర్‌నగర్ : ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కాలువకు సాగునీరు విడుదల చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్‌గౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో అధికారి సంజీవయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా సాగర్ ఆయకట్టు పరిధిలోని మంత్రి సొంత నియోజకవర్గం హుజూర్‌నగర్ ప్రాంతానికి సాగునీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. సాగు పనులు ప్రారంభించే సమయంలో కాలువలకు మరమ్మతుల పేరుతో సాగునీటి విడుదలను జాప్యం చేయడం తగదన్నారు. కాలువ కాంక్రీట్ పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు విజయ్, నాయకులు గుండా నాగరాజు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



అంతరాష్ట్ర వ్యక్తుల వేలిముద్రలు తనిఖీ చేస్తున్న సీఐ చరమందరాజు, పోలీసులు

మఠంపల్లి : అపరిచిత వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజూర్‌నగర్ సీఐ గజ్జె చరమందరాజు అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో టీస్టాల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తూ స్థానికంగా నివసిస్తున్న యూపీ, బిహార్, ఒరిస్సా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల వేలిముద్రలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల వేలిముద్రల సేకరణతో వారు గతంలో ఎలాంటి నేరాలకు పాల్పడినా దొరికి పోతారన్నారు. అపరిచిత వ్యక్తులకు ఇల్లు కిరాయికి ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.బాబు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు బహూకరణ



శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న మాతా సేవా సంస్థ సభ్యులు

మోతె : మండల కేంద్రానికి చెందిన పద్మక్క ఉచిత కుట్టు శిక్షణ కేంద్రానికి శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఎం.రమాదేవి, గిరిజారెడ్డి బుధవారం రెండు కుట్టు మిషన్లు బహూకరించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కుసుమ, విజయ, పద్మ, రాధిక దేవుల పల్లి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

నడిగూడెం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థుల వసతి గదులు, భోజనశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.

కొనసాగుతున్న 'వంద రోజుల ప్రణాళిక'

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి తడి, పొడి చెత్త వేరు చేయూ విధానంపై గృహ యాజమానులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సీజన్‌లో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల వెంట పిచ్చి మొక్కలు, మురుగు కాలువల్లో పూడిక తీత పనులను సిబ్బంది చేపట్టారు. వార్డు ఆఫీసర్లు, ఆర్‌పీలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 1వ వార్డులో గుంజ అనూషకు మంజూరైన రూ. 60 వేల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, మాజీ కౌన్సిలర్ బాషా, నాయకులు కొణతం రాంరెడ్డి, నాగరాజు, నాగయ్య, అలివేలు తదితరులు ఉన్నారు.

హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు కోరారు. బుధవారం డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీ బాలుర హాస్టల్ సందర్శించారు. హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకుని మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, సభ్యులు శంకర్, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు మునగాలలో ముత్యాలమ్మ జాతర

మునగాల : మండల కేంద్రంలో గురువారం ముత్యాలమ్మ జాతర నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. గ్రామస్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు.

1న బీసీ ఐక్య కులాల సమావేశం

నేరేడుచర్ల : పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల విశ్వబ్రాహ్మణ సత్రంలో ఆగస్టు 1వ తేదీన నిర్వహించబోయే బీసీ ఐక్య కులాల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ సంఘం నేత ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వేతనాలు అందక కార్మికులకు ఇబ్బందులు

గరిడేపల్లి : పంచాయతీ కార్మికులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకూబ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గరిడేపల్లి మండలంలోని 14 గ్రామ పంచాయతీ కార్మికుల ఖాతాల్లో నేటికీ వేతనాలు జమ కాలేదన్నారు. అధికారులు వేతనాలు అందేవిధంగా చూడాలని కోరారు. చారి, నర్సయ్య, కొండ సైదులు, మేరమ్మ, చుక్కమ్మ, నాగరాజు, దామోదర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.